
BHARATH SAMACHAR DIGITAL

14, అక్టోబర్ 2025, మంగళవారం భారత్ సమాచార్

# మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డి ఇక లేరు..!



**భారత్ సమాచార్.నెట్, ములుగు :** చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, జర్నలిస్ట్ హక్కుల కోసం కృషి చేసిన కొండా లక్ష్మారెడ్డి (85) ఈరోజు ఉదయం కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సోమవారం తెల్లవారుజామున 5:30 గంటలకు హైదర్‌గూడలోని అపోలో ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి కొండా వెంకట రంగారెడ్డి మనవడైన లక్ష్మారెడ్డి సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించారు.

ఏపీసీసీ ప్రతినిధిగా, క్రీడా మండలి చైర్మన్‌గా పలు పదవులను నిర్వహించారు. రాజకీయాలతో పాటు జర్నలిజంపై ఆయనకున్న మక్కువతో 1980లో స్థానిక వార్తా సంస్థ ఎన్ఎస్ఎస్ (న్యూస్ అండ్ సర్వీసెస్ సిండికేట్) ను స్థాపించారు. ఆయన జూబ్లీహిల్స్ జర్నలిస్ట్స్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, ప్రెస్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అధ్యక్షుడిగా కూడా సేవలందించారు. ఆయన అంత్యక్రియలు నేడు మధ్యాహ్నం 3 గంటలకు మహాప్రస్థానంలో జరగనున్నాయి.

**మరిన్ని కథనాలు :**

> చెరువులో స్నానానికి వెళ్ల యువకుడు గల్లంతు

© 2025 Bharath Samachar